**SRR & CVR GOVT. DEGREE COLLEGE (A) VIJAYAWADA**
**NATIONAL SERVICE SCHEME (NSS) ACTIVITIES 2021-22**

## District Level Competitions on HIV AIDS

District level Awareness on HIV & AIDS computation was conducted on 22/11/2021 at SRR and CVR GOVT Degree College, Vijayawada. In this programme, Elocution computation, Essay writing, Poster painting competitions were conducted for the benefit of the students.



























PRINCIPAL
SRR & CVR GOVT. DEGREE COLLEGE
(Autonomus)
Machavaram, VIJAYAWADA - 520 004.

# జిల్లా స్థాయి పోటీల విజేతలు వీరే



వక్తృత్వ పోటీ విజేతలతో అతిథులు

**మాచవరం, న్యూస్‌టుడే :** మాచవరంలోని ఎస్సారార్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జిల్లా ఎయిడ్స్ నియంత్రణ మండలి, కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ సంయుక్త ఆధ్వర్యంలో ఎయిడ్స్ నివారణ దినోత్సవ కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లాలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల విద్యార్థులకు చిత్ర లేఖనం, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఏడు ప్రభుత్వ డిగ్రీ కళా శాలల నుంచి 28 మంది విద్యార్థులు పోటీ పడ్డారు. చిత్రలేఖనంలో ఇ.అనూష, వి.వేదశ్రీలు (ఎస్సారార్, మాచవరం), పి.వాణి (ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మొవ్వ) తొలి మూడు స్థానాల్లో గెలుపొందారు. కంచి కచర్ల సాంఘిక సంక్షేమ గురుకుల ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థిని కె.రాణి ప్రోత్సాహక బహుమతి పొందింది. వక్తృత్వ పోటీల్లో ఆర్.అజయ్ కుమార్, పి.అనూహ్య (ఎస్సారార్, మాచవరం), పి.మాధవి (మొవ్వ), ఆర్.తేజస్వి (ప్రభుత్వ డిగ్రీ కళాశాల, అవనిగడ్డ) తొలి నాలుగు స్థానాల్లో గెలుపొందారు. ముగింపు కార్యక్రమానికి జిల్లా అదనపు వైద్య, ఆరోగ్యాధికారిణి డాక్టర్ జె.ఉషారాణి ముఖ్యఅతిథిగా హాజరై ఎయిడ్స్ నివారణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విజేతలకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.భాగ్యలక్ష్మి అధ్యక్షత వహించారు. జిల్లా ఎయిడ్స్ నియంత్రణ మండలి ప్రాజెక్ట్ మేనేజర్ పి.కిరణ్, పర్యవేక్షకురాలు కె.ప్రశాంతి చౌదరి, ఎన్‌ఎస్‌ఎస్ సమన్వయకర్తలు డాక్టర్ జి.నాగార్జున, జె.విజయబాబు తదితరులు పాల్గొన్నారు.